# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

'టైం' చూసి ఉలిక్కిపడ్డాను.

బాబి స్కూలు నుంచి వచ్చే టైమయ్యింది. వాడి కోసం గబగబా సేమ్యా ఉప్మా చేశాను. ఉప్మా చేయటం పూర్తవుతుండగానే బాబి వచ్చాడు.

వాడు వస్తూనే పుస్తకాల బ్యాగ్ గది మధ్యలోకి, బూట్లు ఒక మూలకి, సాక్స్ ఇంకో మూలకి విసిరేసి కాళ్లన్నా కడుక్కోకుండా మంచం మీదకు ఒక్క ఎగురు ఎగిరి దాని మీద దొర్లసాగాడు.



ఎంతో శుభ్రతకి ప్రాధాన్యమిచ్చే నేను వాడినలా చూస్తుంటే విపరీతమైన కోపం వచ్చింది.

కోపాన్ని అదిమిపెట్టుకొని, "బాబీ, కాళ్లు కడుక్కోనిరా, టిఫిన్ తిందువు గానీ" అన్నాను.

"నేను ఇప్పుడు కాళ్లు కడుక్కోను, టిఫిన్ తీసుకురా" అన్నాడు.

వాడి పొగరమోత్తనానికి నా కోపం ఇంకా పెరిగినా సహనాన్ని కోల్పోకుండా "బాబీ నువ్వు చాలా మంచివాడివిరా, కాళ్లు కడుక్కురామ్మా, నీకిష్టమైన సేమ్యా ఉప్మా చేశాను. టిఫిన్ చల్లారిపోతుంది" అన్నాను.

"కాళ్లు కడుక్కోపోతే నేను చెడ్డాడినా, నీ టిఫినేమీ నాకక్కర్లేదు" కోపంగా అన్నాడు బాబి.

'అమ్మో! వీడు నన్ను తిట్టించేటట్టు ఉన్నాడు' అనుకొని గబగబా ఉప్మా ప్లేటు తీసుకొని వాడి దగ్గరకు వెళ్లాను. ప్లేటు ముందుకు జాపుతూ టిఫిన్ "తిను బాబీ" అన్నాను.

"నాకేం అక్కర్లేదన్నానుగా" అంటూ ప్లేటు విసిరిగొట్టాడు వాడు. ప్లేటూ పైకెగిరి రూపుకు కొట్టుకొని ఒక మూలకెళ్లి పడింది. గది మొత్తం సేమ్యా శుద్దలతో అతుక్కుంది.

వాడి పెంకితనానికి నా సహనం నశించింది. నా స్థితేమిటో నేను మరచి, "బాబీ, నువ్వింకా పసివాడివా? పెద్దవుతున్నావు. మంచి - చెడు ఆలోచించే జ్ఞానం లేనివాడవు కావు. మంచి అలవాట్లు ఎటూ లేవు, మంచి బుద్ధి కూడా లేకుండా చేసుకోకు..." కళ్లు బైర్లు కమ్మేలా నా చెంప చెళ్లుమంది. నేను తేరుకొని చూసేసరికి ఎదురుగా ఉగ్రరూపంతో మా అత్తగారు.

"గొడ్డుమోతు దానివి నీకేం తెలుసే పిల్లల పెంపకం? ఇంకొకసారి బాబీని ఏమయినా అంటే ఊరుకునేది లేదు" అంటూ బాబీ వైపు తిరిగి, "రా కన్నా నీకు నేను డబ్బులిస్తాను, బయటకెళ్లి నీకు కావలసింది కొనుక్కుని తిను" అంటూ బాబీని పిలిచింది.

వాడు నా వైపు హేళనగా చూస్తూ అత్తయ్యగారి వెంట వెళ్లిపోయాడు. నేను నిలుచున్న చోటే కూలబడిపోయాను. అత్తగారి మాటలు గుండెల్లో వాడిగా పొడుస్తున్నట్లు అనిపించింది.

నేను... గొడ్డుమోతు దానినా! అలా కావడానికి కారణం తన కొడుకు కాదా! నాతో పెళ్లి నిశ్చయమవ్వగానే నేను తల్లినయితే బాబీని సరిగ్గా చూడనని ఆయన పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నారే, మరి నేను తల్లిని కాలేనని దెప్పటం ఎందుకు!

బాబీ విషయంలో ప్రతి చిన్న సంఘటనను పెద్దది చేసి ఇల్లు నరకంగా మారుస్తుంటే రోజురోజుకూ జీవితం అంటేనే విరక్తి కలుగుతోంది. నా జీవితంతో సుఖమంటే చావేనేమో!

"మీనా! వంట చేసేది ఉందా లేదా?" అత్తగారి అరుపుకు ఈ లోకంలోకి వచ్చాను. గబగబా గది శుభ్రం చేసి వంటగదిలోకి నడిచాను.

***

అర్ధరాత్రి అందరూ గాఢంగా నిద్రపోతున్నారు. నేనొక్కదాన్నే కొరివిదయ్యంలా మెలకువతో ఉన్నాను. మానసికంగా అశాంతి రోజురోజుకూ పెరుగుతోందేకానీ తగ్గటం లేదు.

అసలు మాలో ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు? అని ప్రశ్నిస్తే జవాబు దొరకదు.


ఈ ఇంట్లో నాకు స్వేచ్ఛ లేదా అనుకుంటే చాలా ఉంది అనుకోవచ్చు. వంట చెయ్యడంలో స్వేచ్ఛ ఉంది. బట్టలు ఉతకడంలో స్వేచ్ఛ ఉంది. బజారు వెళ్లి కూరలు, వెచ్చాలు తేవడంలో స్వేచ్ఛ ఉంది. ఎందుకంటే మొదటి భార్యకు ఇవేవీ సరిగ్గా తెలియవుగాబట్టి. నా చీరలు నేను కొనుక్కోవటంలో నాకు స్వేచ్ఛ లేదు.

కానీ నాకా విషయం తెలియగూడదన్నట్లు నా మీద అభిమానం కనపరుస్తున్నట్లు తానే కొనుక్కు వస్తారు. అక్కడున్న వాటిలో బాగా నాసిరకం చూసి నా పుట్టింటి నుండి ఎవరయినా వస్తే, ఎందుకండి అంత దూరం నుండి రావడం, మీరు మీనాని ఎప్పుడు చూడాలనుకుంటే అప్పుడు కబురు చెయ్యండి. నేనే తీసుకు వస్తాను" అనేవారు.

దాంతో మా వాళ్లూ రావడం మానేశారు. అంతా రెండో పెళ్లి చేసుకున్న వారు రెండో భార్యను ఎంతో 'ప్రేమ'గా చూసుకుంటారు అంటారు కానీ నా విషయంలో మాత్రం అది తప్పని తేలింది. ఆయన మొదటి భార్య బాగా ఆస్తిపరురాలు.


ఒక పెళ్లిలో ఈయనను చూశారట. అందంగా ఉండే ఈయనను ఇష్టపడ్డారు.

ఆ పెళ్లిలోనే రెండు కుటుంబాల వాళ్లు ఒకే అనుకున్నారు. ఎంత స్పీడ్‌గా వాళ్ల పెళ్లి జరిగిందో అంతే స్పీడ్‌గా ఆమె జీవితం ముగిసింది. పెళ్లవ్వడం,



## నిజంగానా?!!

తమిళ సినీ రంగంలో తనపై పుకార్లు ఎక్కువైపోతున్నాయని, ఇక ఆ రంగానికి గుడ్‌బై చెప్పాలనుకుంటున్నట్టు ఆమధ్య సెలవిచ్చిన మీరా జాస్మిన్ తన తాజా తమిళ చిత్రం 'నేపాలి'లో హాట్ హాట్ దృశ్యాల్లో నటించి టాకాఫ్ ద ఇండస్ట్రీ అయిందిప్పుడు. భరత్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో మీరా జాస్మిన్ కొన్ని సీన్లలో కాస్త శృతిమించిన శృంగార ప్రదర్శనే చేసిందిట. బహూశా ఆ సీన్లే సెన్సారు కత్తెరకి గురైనా ఆశ్చర్యం లేని విధంగా అంత హాట్‌గా వున్నాయని కోలీవుడ్ వర్గాల కథనం.



బాబి పుట్టడం వాడికి ఆరేళ్లు వచ్చేసరికి ఆవిడకు హైఫీవర్ వచ్చి చనిపోవడం జరిగింది. ఆవిడ గుర్తుకు వస్తే ఈ రోజుకీ నా మనస్సులో ఏదో తెలియని బాధ కలుగుతుంది. చాలా చిన్న వయస్సులోనే ఆమెకు నూరేళ్లు నిండాయి కదాని. బాబీని చూస్తే నాకు ఎంతో జాలి. తల్లి ప్రేమని సాంతం అనుభవించలేకపో యాడని.

బాబిని వాళ్ల అమ్మమ్మ, తాతయ్యలు పెంచుకోవాలనుకున్నా ఈయన ఇష్టపడలేదు. నా కొడుకు నా దగ్గరే ఉండాలంటూ. అదంతా తన కూతురు, మనవడి మీద ప్రేమనే అనుకున్నారు. కానీ, మనవడి పేరునున్న ఆస్తి మీద ప్రేమని తెలుసుకోలేకపోయారు. నాతో పెళ్లి నిశ్చయమైన తరువాత ఆయన పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుంటే 'తన మనవడు ఎంత అదృష్ట వంతుడు!' అని మురిసిపోయారేగానీ తమ కూతురులాంటి ఇంకో ఆడపిల్ల జీవితంలో ఏం కోల్పోతుందో ఆలోచించలేకపోయారు. 'కట్నం' ఇవ్వలేక మా వాళ్లు ఈయనకు నన్ను కట్టబెడ్తే జీతం ఇవ్వక్కర్లేని పనిమనిషి తమకు దొరికి నట్లుగా వీళ్లు భావిస్తున్నారు.

బాబీ తల్లి స్థానంలోకి నేను వచ్చినా 'అమ్మా' అని పిలిపించుకోలేకపో యాను. కనీసం 'పిన్నీ' అన్న పిలుపుకు కూడా నేను నోచుకోలేదు. 'సవతి తల్లి' అంటే సరిగ్గా చూడదనే భావం వీళ్లందరి మనస్సుల్లో ఉండటమే కాకుండా బాబీ మనస్సులోనూ ఆ భావం కలిగేట్టు చేశారు. ఫలితం... బాబీకి, నాకూ మధ్య రోజురోజుకు దూరం పెరుగుతుందేగానీ తరగటం లేదు. ఇక ఈయనతో నా జీవితం... ఒక ప్రశ్నార్థకమే. భార్యామణి ఉద్యోగంలా ఉందే గానీ ఇది నా ఇల్లు, నా సంసారం అని అనిపించదు. ఈయనకు నేను మొదటి భార్యను కాకపోవచ్చు. నన్ను చేసుకున్నంత మాత్రాన నేను ఆవిడ స్థానంలోకి రాలేనని తెలుసు.

నా సమక్షం తన మొదటి భార్యని గుర్తుకు తెస్తూ ఆమె జ్ఞాపకాలు బాధపె డ్తాయని తెలుసు. అందుకే నేను ఎంతో అణకువతోను, సహనంతోనూ అన్ని వేళలా ఎంతో జాగ్రత్తగానూ ఉండేందుకు ప్రయత్నిస్తాను. నేనేమీ కొత్తగా పెళ్ల యిన అమ్మాయిల్లా భర్తతో సినిమాలకు, షికార్లకు వెళ్లాలని అనుకోవం లేదు. ఆయన నుంచి ఒక చిన్న పలకరింపు కోసం ఎదురుచూస్తాను. ఊహూ... పెళ్లి కానంతవరకు ఆయన నాకు అపరిచితులు, నేనూ ఆయనకు అంతే. 'పెళ్లి' అనే బంధంతో ఇద్దరు అపరిచితులు కలసి చేసే జీవన పయనం ఇలాగేనా సాగేది?

ఆరోగ్యం బాలేక పడుకుంటే, నుదుటి మీద చెయ్యి వేసి, "మీనా ఒంట్లో బాలేదా? ఏమయినా టాబ్లెట్ తీసుకురానా" అని అడుగుతారేమోనని ఆశపడ తాను.

నేను బాబీ మానసిక స్థితిని అర్థం చేసుకోగలను. అమ్మ చేతి గోరుముద్దలు తింటూ, అమ్మ గుండెల్లో ఆదమరచి నిదురబోయే వయస్సులో, ఆ అమ్మ వాడికి దూరమవ్వటం... మనస్సును ఎంతో కలచివేస్తుంది. తల్లయ్యే అవకాశం లేని నేను 'మాతృత్వం' కోసం ఎంతగా అలమటిస్తున్నానో వాడికి ఎలా తెల పను? ఆయనకు నేను భార్యలాంటిదాన్ని. బాబీకి తల్లిలాంటిదాన్ని. మా బంధాలు ఇంతవరకే. ఎవరికి ఎవరం ఏమీ కాము. మా ముగ్గురిని 'విభజించు - పాలించు'లాగా చేస్తారు బాబి అమ్మమ్మ, నాయనమ్మలు.

ఇందులో వారి తప్పు కన్నా, స్వార్థమే కనబడుతుంది. తన కూతురు కొడు కును కొత్తగా వచ్చినామె సరిగ్గా చూడదని భయం బాబి అమ్మమ్మ కుంటే, కొడుకు కొత్త పెళ్లాంపై ప్రేమను పెంచుకుంటే, ఇద్దరూ కలసి బాబీని సరిగ్గా చూడకపోతే వాడి అమ్మమ్మ, తాతయ్యలు తీసుకుపోతారేమోననే భయంతో నాయనమ్మ.

మనుషుల కన్నా, మనస్సుల కన్నా 'డబ్బే' ముఖ్యమనుకునే వీళ్లకు క్షణిక మైన ఈ జీవితం ఎంత విలువైనదో ఎలా తెలుస్తుంది! నేనూ నా వాళ్లూ అను కునే నేను వీళ్ల ప్రేమ కోసం ఎంతగా అలమటిస్తున్నానో ఎలా తెలపను? బాబి ఈరోజు చిన్నవాడే కావచ్చు.

కానీ పెద్దయిన తర్వాత వీళ్లకు తనమీద కన్నా తన డబ్బు మీదే ప్రేమ ఎక్కువని తెలుసుకున్న రోజు వీళ్ల పెంపకంలో పెరిగే తను కూడా ఆ డబ్బు మీదే ప్రేమని పెంచుకొని వీళ్లను నిర్లక్ష్యం చేసిన రోజు ఈయన మానసిక స్థితి ఏమవుతుందో ఆలోచిస్తుంటేనే భయమేస్తుంది.

***


"మీనా లేచావా'' అత్తయ్యగారి పిలుపుతో గడియారం వంక చూశాను. నా దినచర్యను మొదలుపెట్టాలి.

ఈ రోజు ఎలాంటి ఉపద్రవం ఎదుర్కోవాలో అనుకుంటూ లేచాను. ఒకరి కొకరు అనుకోవడంలోని మాధుర్యం, ఎవరికెవరు అనుకోవటంలోని నిర్లిప్తత... ఇదే...నా.. జీవితం!

★

## యజమానిని రక్షించిన చిలుక

అమెరికాలోని ముస్సీలో 33 సంవత్సరాల షాన్నర్ కోన్వెల్, తన 9 ఏళ్ల కొడుకు టీవీ చూస్తూ నిద్రలోకి జారిపోయి ఉండగా ఇల్లు అంటుకుంది.



ఇంట్లోవాళ్ల మాటల్నే కాకుండా ఇంట్లో వినిపించే ప్రతి శబ్దాన్నీ మిమిక్ చేసే వాళ్ల పెంపుడు చిలుక ఫైర్ అలారంలా గట్టిగా అరిచింది. దాంతోవాళ్లు ఉలిక్కిపడి లేచి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఆ తరువాత కాసేపటికి కానీ అసలు ఫైర్ అలారం మోగలేదుట.

-తటవర్తి

